నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

గురువారం 30 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 30, 2023

# నేడే పోలింగ్

## అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- ఉదయం 7నుంచి సాయంత్రం 5గంటల వరకు ఓటింగ్
- రెండు నియోజకవర్గాల్లో 566 పోలింగ్ బూత్‌లు
- ఎన్నికల బరిలో 40మంది అభ్యర్థులు
- ఓటు వినియోగించుకోనున్న 2,41,855 మంది

5లో..

- పోలింగ్ స్టేషన్లకు తరలిన సిబ్బంది, సామగ్రి
- ఓటు వేసేందుకు గుర్తింపు కార్డు తప్పనిసరి
- సమస్యాత్మక కేంద్రాల వద్ద అదనపు బలగాలు
- ఈవీఎంల తరలింపు వాహనాలకు జీపీఎస్‌లు
- వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి పర్యవేక్షణ
- ప్రశాంత ఎన్నికల కోసం పటిష్ట పోలీసు బందోబస్తు
- భువనగిరిలోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచనున్న ఈవీఎంలు



అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. గురువారం ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగనున్నది. అందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించారు. భువనగిరి, ఆలేరు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి బుధవారం ఎన్నికల సిబ్బంది సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. రెండు నియోజకవర్గాల్లో ఎన్నికల బరిలో 40మంది అభ్యర్థులు ఉన్నారు. 566 పోలింగ్ స్టేషన్లలో 4,50,207 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. పోలింగ్ తీరును వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించనున్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత భువనగిరిలోని అరోరా కాలేజీకి ఈవీఎంలను తరలించి స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచనున్నారు. ఈవీఎంల తరలింపు వాహనాలు, సెక్టోరియల్ ఆఫీసర్ వాహనాలకు జీపీఎస్‌లను అమర్చారు.

*– యాదాద్రి భువనగిరి, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ)*



భువనగిరిలోని పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూటింగ్ సెంటర్‌లో ఎన్నికల సిబ్బంది

## ఓట్ల కోసం పల్లెలకు క్యూ

***అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేసేందుకు జనం సొంతూళ్ల బాట పట్టారు. బయల్దేరారు. హైదరాబాద్ నుంచి వస్తున్న వారితో రహదారులు రద్దీగా మారాయి. బస్టాండ్లు కిటకిటలాడాయి. బుధవారం చౌటుప్పల్‌లో 65వ జాతీయ రహదారిపై బారులుదీరిన వాహనాలివి.***

8లో..

*– చౌటుప్పల్, నవంబర్ 29*



## ధరణి జోలికొస్తే తరిమికొడ్తం

- కాంగ్రెస్‌ను నమ్మితే ఆగమే అంటున్న రైతాంగం
- 101 కాలమ్స్‌తో అన్నదమ్ముల మధ్య పంచాయితీకి ఆస్కారం
- మళ్లీ పోలీస్ స్టేషన్లు, కోర్టు కేసుల చుట్టూ తిరుగుడే..

6లో..

### ధరణి తీసేస్తే మళ్లీ లంచాల రాజ్యమే..



'కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేసి పాత రెవెన్యూ చట్టాన్ని తీసుకొస్తామంటున్న రేవంత్‌రెడ్డి మాటలతో రైతులంతా ఆందోళన చెందుతున్నారు. మళ్లీ పటేల్, పట్వారీ వ్యవస్థతో రైతులకు తిప్పలు తప్పవు. గతంలో ఈ వ్యవస్థతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడిన సంగతి తెలిసిందే. లంచం ఇవ్వనిదే పని జరిగేది కాదు. ఈక్రమంలో లంచావతారులకు చెక్ పెట్టాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ తీసుకొచ్చారు. ఈ పోర్టల్‌తో భూములకు సంబంధించిన ఘర్షణలు, కేసులు పూర్తిగా తగ్గాయి. గ్రామాలన్నీ ప్రశాంతంగా మారాయి. ఇదంతా ఇష్టం లేని కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు మళ్లీ రైతులకు హాని కలిగించేలా ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. రైతులకు 3 గంటల కరెంట్ చాలని, వ్యవసాయానికి 10హెచ్‌పీ మోటర్లు వాడాలని చెబుతున్నారు. వారి మాటలు వింటే రైతులు మళ్లీ ఆగం కావాల్సిందే. కాంగ్రెస్ నాయకులతో రైతులంతా జాగ్రత్తగా ఉండాలి. రైతులను రాజు చేయాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలతో అన్నదాతలంతా క్షేమంగా ఉన్నారు. సీఎం కేసీఆర్ వెంటే రైతులమంతా ఉంటాం'

*– సింగిరెడ్డి కాంతారెడ్డి, రైతు, రంగాపురం, బొమ్మలరామారం*

## కాంగ్రెస్ వస్తే ఎవుసం కుప్పకూలుడే

- కరెంట్ కోసం మళ్లీ పడిగాపులు తప్పవు
- 10 హెచ్‌పీ మోటరు మా వల్ల కాదంటున్న రైతులు

7లో..

### 3 గంటల కరెంట్‌తో మొదటి మడి కూడా తడవదు

'కాంగ్రెస్ హయాంలో నాణ్యమైన కరెంట్ ఉండేది కాదు. ఎప్పుడు కరెంట్ వస్తుందో? ఎప్పుడు పోతుందో తెలిసేది కాదు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో ఎండిపోయి రైతులు నష్టాలపాలైన సంఘటనలు కోకొల్లలు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందుతున్నది. ఎక్కడ చూసినా పంటలు పచ్చగా కళకళలాడుతున్నాయి. నిరంతర విద్యుత్‌తో రైతులు సంతోషంగా ఉన్నారు. పాడిపరిశ్రమ ఎంతగానో అభివృద్ధి చెందింది. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకులు వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలనడం వారి అవగాహనా రాహిత్యానికి నిదర్శనం. 3 గంటల కరెంట్‌తో మొదటి మడి కూడా తడవదు. కాంగ్రెస్‌కు ఓటు వేసి అంధకారాన్ని కొనితెచ్చుకోవద్దు. రైతులంతా కేసీఆర్ సర్కారుకు అండగా నిలువాలి'

–రెడ్డి సురేఖ, మహిళా రైతు, నాగిరెడ్డిపల్లి, భువనగరి మండలం

